ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనలో ముఖ్య భూమిక పోషిస్తా : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు లో కీలక భూమిక పోషిస్తానని,కార్పొరేషన్ ఏర్పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలో ఉందని నాగరకర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చెప్పారు రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి ని కల్సిన సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగరకర్నూల్ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యామ్ సుందర్,జిల్లా సంఘం అధ్యక్షుడు బచ్చురామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ న్యాయమైన కోరిక అన్నారు పేద ఆర్యవైశ్యు లను ఆదుకోవడానికి కార్పొరేషన్ సహకారాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల లో ఆర్యవైశ్యులకు భాగస్వామ్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో సంఘం భవన నిర్మాణం కొరకు కోటి రూపాయలు మంజూరు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచెర్ల రమేష్,కోశాధికారి శివ్వ జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్,మిరియాల రాజయ్య, చంద్రకుమార్, శ్రీరాములు,గంధం ప్రసాద్, ఎలిమే సత్యం, మెడిశెట్టి సురేష్,ఉప్పు ఆంజనేయులు,బొడ్డు రమణ,స్వామి, గంధం వెంకటేష్,భలాన్ పల్లి అశోక్,పూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయ సమస్యలపై సన్నాక సదస్సు

మహబూబ్ నగర్ :ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.సిపిఎస్ రద్దు చేయాలని, పి.ఆర్.సి., కమిటీవేయాలని,ఐ.ఆర్.,ప్రకటించాలని,బదిలీలు, పదోన్నతులు , నియామకాలు చేపట్టాలనే అంశాలపై సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయుటకు సన్నాహక సదస్సు మహబూబ్ నగర్‌లోని యూటీ ఎఫ్‌ఎఫ్ కార్యాలయంలో జరుగు సదస్సుకు ఉపాధ్యాయులందరూ రావాలనిటిఎస్‌యూటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్,డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిత్య,ఎస్. వెంకటేశ్వర్లు,టిపిటిఎఫ్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమూద్, నవీన్ కోరారు.

అంతర్మధనం

- జాబితాపై ఆశావాహుల మౌనం
- ఎన్నికలు సమీపిస్తున్నాకొద్ది అసమ్మతి పెరిగే అవకాశం
- గెలుపోటములపై తీవ్ర ప్రభావం
- రెండో శ్రేణీ నాయకత్వ నిర్వీర్యం కోసమే యత్నం

తుపాన్ వచ్చేముందు సముద్రం ప్రశాంతంగా ఉన్నట్లుగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన చేసిన తర్వాత ఆశావాహులు మౌనంతో ఉన్నారు. మొన్నటి వరకు తమకే టికెట్లు వస్తాయని ఆశించిన నాయకులను ఖంగుతినేలా అభ్యర్థుల ప్రకటన చేశారు. ఉమ్మడి జిల్లాలో ఐదు ఆరు స్థానాలు మినహా మిగితా నియోజకవర్గాలలో అవకాశం చేజారిపోయే అవకాశాలున్నాయి. అందుకే అవకాశాలు దక్కని నాయకులు అభ్యర్థులు ఆగ్రహంతో ఉన్నారు. వీరిని అదిష్టానం బుజ్జగించకపోతే గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని నాయకులు తెలిపారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎన్నికలకు మరో మూడు నెలల సమయం ఉండగానే సీఎం కేసీఆర్ అభ్యర్థుల ప్రకటన చేశారు. ఉమ్మడి జిల్లాలో 14 సీట్లలో సిటింగ్‌లకే అవకాశం కల్పించారు. దీంతో ఎక్కడా ఎటువంటి నిరసనలుగాని ఆందోళనలు చేయలేదు. అయినా... నాయకుల్లో మాత్రం లోలోపల అసమ్మతి రాజుకుంటోంది. బయటకు చెప్పకపోయినా... తమ సమీప కార్యకర్తల దగ్గర అదిష్టానం తీరు గురించి చెబుతూ.. తాము పార్టీకి చేసిన సేవలను గుర్తించలేదని తెలిపారు. కార్యకర్తలు మాత్రం పార్టీ ఏదైనా సరే పోటీలో ఉండాలని తీర్మానం చేస్తున్నారు. ఇంకొందరయితే... అదిష్టాన నిర్ణయంలో మార్పురాకపోతే బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉండే వారిని ఓడించి తీరుతామని హెచ్చరిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో మొదటి నుంచి బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కాసిరెడ్డి నారాయణరెడ్డి పోటీ పడుతున్నారు.ఇతన్ని కాదని సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు అవకాశం కల్పించారు. దీంతో ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకోసం విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్సీతో గోలిశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ బాలాజీ సింగ్‌లు టికెట్‌ను ఆశించారు. అచ్చంపేట నియోజకవర్గం నుంచి ప్రభుత్వ చిప్‌విప్ గువ్వల బాలరాజుకు మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారు. దీంతో నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ఆయన కుమారుడు భరత్ ప్రసాద్ ఆశలు గల్లంతయ్యాయి. గతంలో రెండు సార్లు జడ్పీ చైర్‌మెన్ అవకాశం వచ్చినా... అడ్డుకున్న గువ్వల బాలరాజును ఎలాగైనా ఓడిస్తామని కార్యకర్తల ముందు అన్నట్లు తెలుస్తోంది. కొల్లాపూర్ నుండి కాంగ్రెస్ నుండి గెలిచి తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మరోసారి అభ్యర్థిత్వం ఖరారు చేశారు. ఇక్కడి నుంచి సీనియర్ నాయకులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సైతం టికెట్ ఆశించారు. వనపర్తి నుంచి జడ్పీచైర్‌పర్సన్ బీఆర్ఎస్‌లో ఉండి తిరుగుబాటు బావుట ఎగరేసి తిరిగి బీఆర్ఎస్‌లోచేరారు. ఆయనలో నేటికి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. గద్వాలలో జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య సైతిం పోటీ పడేది. ఇప్పుడామే కాంగ్రెస్‌లో చేశారు.

గెలుపోటములపై ప్రభావం

ఇప్పటికిప్పుడు తిరుగుబాటు లేకున్నా.. ఎన్నికల్లో కలిసి పనిచేయడం కష్టమే. ముఖ్యంగా టికెట్ ఆశించి బంగపడ్డవారిని బుజ్జగించే యత్నం చేసినా వీరు మనుస్పూర్తిగా పనిచేసే అవకాశాలు లేవు. వీరు క్యాడర్‌కు గెలుపు కోసం పనిచేయాలనే ఆదేశాలు చేయరు. దీంతో అసమ్మతివాదుల బుజ్జగింపు ఫలించకపోవడంతో బీఆర్ఎస్ గెలుపుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

' 2/23 నోటిఫికేషన్ రద్దు చేయాలి '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2/22 నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ చౌరస్తాలు నోటిఫికేషన్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి ఎగ్జామ్స్ రాయాలని నిబంధన పెట్టడం చాలా అన్యాయమని వారు ఆరోపించారు. ప్రభుత్వ తీరుపై వారు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. 16 సంవత్సరంల నుండి విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం మాపై కరుణ చూపడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వం ఎప్పటికైనా స్పందించి రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వంనికి డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుజయమ్మ, మంజుల ఉపాధ్యక్షురాలు గిరిజరెడ్డి, అనురాధ, ఎల్లమ్మ, రేణుక, సహాయ కార్య దర్శులు. .రాణి,అంజమ్మ,కవిత,పద్మజ,అలివేలు.జిల్లా కోశాధికారి.. అన్నపూర్ణ నాయకురాలు భాగ్యరెడ్డి, సుజాత, చెన్నమ్మ, మంగమ్మ వెంకట్నార్సమ్మ, తిరుపతమ్మ గౌసియ బేగం, నిర్మల, జానకి, పద్మ, సింధూరి, పద్మావతి, కృష్ణవేణి, రాములమ్మ తదితరులు సోదరీమణులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1వ ఉపాధ్యాయ సంఘాల మహాధర్నా



నవతెలంగాణ- మహమ్మదాబాద్

సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో ధర్నా చౌక్ దగ్గర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఏర్పాటు చేసిన మహాధర్నా విజయవంతం చేయాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ అన్నారు. గురువారం మండలపరిధిలోని ఆయా గ్రామాలలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హైదరాబాద్ లో జరిగే మహాధర్న మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులు ఈ మహాధర్నను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలిని,పిఆర్సి కమిటీ వేసి,ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్ వర్మ,యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎస్ వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సాయన్న, మండల ఉపాధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,సువర్ణ,అనిత, పుష్పలత,శ్యామల,రేణుక దేవి,మల్లేష్ పాల్గొన్నారు.

'ఓటర్ల జాబితా పకడ్బందీగా నిర్వహించాలి '



నవతెలంగాణ - మహమ్మదాబాద్

ఓటర్ల జాబితా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్లు జాబితా వివరాలు పూర్తి విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఓటర్లు ఎవరైనా నమోదు చేసుకోకుంటే సెప్టెంబర్ లోపు పూర్తి చేసుకోవాలని అధికారులుకు సూచించారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ క్రమంలో తహసీల్దార్ యేసయ్య, ఆర్ఐ యాదయ్య, సీనియర్ అసిస్టెంట్ శివ శంకర్, సర్వేర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ట్రాఫిక్ సిబ్బంది తో కలసి పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 04 మంది ద్విచక్ర వాహన చోదకులు పట్టుపడ్డట్లు వారు తెలిపారు. వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు నందు హాజరుపరచగా జడ్జి డి నిర్మల ఇద్దరికి 2000/- , ఒక్కరికి 2500/- చొప్పున నగదు జరిమానా మరొక్కరికి 3500/- నగదు జరిమానా తోపాటు 10 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ని పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం



మిడ్జిల్ : మిడ్జిల్ తహసీల్దారుగా రాజు నాయక్ బదిలీపై రావడంతో మండలంలోని వల్లపు రావు పల్లి గ్రామానికి చెందిన రైతులు టిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాసులు గుప్త మాట్లాడుతూ, మిడ్జిల్ మండల ప్రజల సమస్యలు తహసీల్దార్ రాజు నాయక్ అన్నీ తెలుసన్నారు. గతంలో మండలంలో పనిచేసిన రాజునాయకు ప్రజల సమస్యలు తెలుసని తెలిపారు. నిరంతరం రైతుల కోసం పేద ప్రజల కోసం తహసీల్దారు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని కొనియాడారు. మండలంలో ఏలాంటి భూ సమస్యలున్న పరిష్కరించాలని తాసిల్దారును కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు చంద్రమౌళి గౌడ్, డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, మండల రైతు సమన్వయ డైరెక్టర్ శ్రీనివాస చారీ, గ్రామ యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బీసీ నాయకులు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ కోసం నిరసన చేస్తే అరెస్టు చేస్తారా ?

మిడ్జిల్ : పేద ప్రజల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నిరసన కార్యక్రమానికి పిలుపు ఇస్తే అక్రమంగా బిజెపి నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ టిఆర్ఎస్ ప్రభుత్వం మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో అక్రమ అరెస్ట నిరసిస్తూ ఆయన మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాబోవు రోజులలో ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్తారని తెలిపారు అరెస్ట్ అయిన వారిలో రాజేశ్వర్ , పల్లె తిరుపతి , మండల అధ్యక్షులు కావలి నరేందర్ను హౌస్ అరెస్ట్ చేసి మిడ్జిల్ పోలీసులు ముందస్తుగా పోలీస్ స్టేషన్ కు తరలించారు.అర్హులైన వాళ్లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.అరెస్టు చేసి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల కోసం ప్రజాపోరాటాన్ని ఆపలేరని హెచ్చరించారు.

నేడు బీఆర్ఎస్ ర్యాలీని జయప్రదం చేయాలి

వీపనగండ్ల : కొల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికై అయినా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్‌కు నేడు హజరౌతున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు నేడు వనపర్తి పట్టణంలోని నాగవరం గ్రామం నుంచి ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ వనపర్తి పానగల్ వీపనగండ్ల చిన్నంబాయి పెంట్లవెల్లి కొల్లాపూర్ వరకు బైకు ,కార్లతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

వీపనగండ్ల మండల ఎస్ఎస్‌జిఎఫ్ జట్లు ఎంపిక

వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో వీపనగండ్ల మండల స్థాయి అండర్ 14 అండర్ 17 విభాగాల నుంచి కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడా పోటీలను మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఎస్ఎంసి చైర్మన్ రమేష్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి జీవితంలో మంచి స్థానంలో ఉండాలని చించారు ఎంపికైన క్రీడాకారులు త్వరలో నిర్వహించే జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సోలిపురం పాఠశాల పిఈటిలు మన్యం, రమేష్ ,లక్ష్మి, కలవరల పాఠశాల పిఈటి తదితరులు పాల్గొన్నారు

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ వీపనగండ్ల.

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 26వ తేదీన 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని జెడ్పిటిసి, మండల రైతు బంధు అధ్యక్షులు, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ సర్పంచులు, ఎంపీటీసీల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి హైకోర్టు సంచలన తీర్పు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



గద్వాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదంటూ... హైకోర్టు సంచలన తీర్పు గురువారం ఇచ్చింది. ఎన్నికల అఫిడవిట్‌లో వాస్తవాలను దాచి పెట్టారనే విమర్శలను ఆయన ఎదురుకుంటున్నారు. 2014 ఎన్నికల సమయంలో అఫిడవిట్‌లో చూయించిన ఆస్తులను తిరిగి 2018 ఎన్నికల సమయంలో చూయించలేదని అప్పటి ప్రత్యర్థి బిజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై ఇపీ-4 2019కింద కేసు వేశారు. నాలుగేండ్లుగా కేసు విషయంలో కోర్టుకు వెల్లకుండా నిర్లక్ష్యం కారణంగా కోర్టు ఈ తీర్పు ఇచ్చినట్లు సమాచారం. మూడు లక్షల జరిమానా విధిస్తూ అందులో 50 వేలను డీకే అరుణకు ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు.ఇటీవల కొత్తగుడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విషయం లోనూ...కోర్టు ఇటువంటి తీర్పునే ఇచ్చింది. తెలం గాణలో జరగుతున్న వరుస కేసుల తీర్పులు చూస్తుంటే ఇంకా కొంత మంది పై కేసులు నడు స్తుండటంతో వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తు తున్నాయి. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో కొందరిపై కేసులు నడుస్తుండటం గమనర్హం.

తప్పుడు సమాచారంతో కోర్టుకు వెళ్లారు



ప్రజాబల ముంటే ఎన్నికల్లో తమ సత్తా చాటాలి.చిన్న చిన్న సాంకేతిక కారణాలతో కోర్టుకు వెళ్లడం సరికాదు. ఎక్స్‌పార్టీ చేసేటప్పుడు నాకు సమాచారం ఇవ్వాలి.నేను న్యాయ పరంగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాను.

బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

వాస్తవ విషయాలు దాచిపెట్టారు



2018లో జరిగిన ఎన్నికలకు ముందు సమర్పి ంచిన అఫిడవిట్‌లో అనేక విషయాలు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి దాచిపెట్టారు. 2014లో ఉన్న ఆస్తులను 2018లో ఎందుకు దాచి పెట్టారో చెప్పాలని కోరుతూ... కోర్టుకు వెళ్లాము. కోర్టు నడుస్తుంటే నాలుగున్నర ఏండ్ల కాలంలో ఏనాడు కోర్టు ముఖం చూడలేదు. వాస్తవాలు బయడ పడుతాయన్న కారణంతోనే ఎమ్మెల్యే కోర్టుకు రాలేదని నమ్ముతున్నాను.

డీకె అరుణ, బీజేపీ జాతీయ అధ్యక్షులు

ఎన్నికల ముందే అఫిడవిట్ పేరిట మంత్రిపై దుష్ప్రచారం

- సోషల్ మీడియాలో న్యాయపరంగా కఠిన చర్యలు
- బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు విక్రమ్ దేవ్, అడ్వకేట్ శర్మ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజల హృదయాలను చూరగొని అత్యధిక మెజారిటీతో ఎన్నికల్లో విజయం సాధించిన మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కు ప్రజల్లో ఉన్న ఆదరణ జీర్ణించుకోలేక తప్పుడు కేసులతో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు విక్రమ్ దేవ్, అడ్వకేట్ వెంకట్రాం శర్మ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి చేసి ప్రజల మనసు గెలవలేని కొందరు మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యతిరేకుల స్పాన్సర్‌షిప్‌తోనే అఫిడవిట్ కుట్ర సాగుతోందని అన్నారు. అఫిడవిట్ అంశంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని సాక్షాత్తు కేంద్ర ఎన్నికల సంఘమే క్లీన్ చిట్ ఇచ్చినా కుట్రదారులు ఆ అంశాన్ని దాచిపెట్టి మళ్లీ కోర్టుల మెట్లు ఎక్కుతున్నారని తెలిపారు. అభివృద్ధిలో ఎవరూ సాటిలేని మంత్రిపై ఎలాంటి ఆరోపణలు చేసేందుకు అవకాశం లేక ఇలాంటి కుట్రలు చేస్తున్నారన్నారు. ఎఫ్ఐఆర్ పేరిట సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని... తీరా పోలీసులకు సరైన ఆధారాలు ఇవ్వడంలో మాత్రం విఫలం చెందారని అన్నారు. అందుకే పోలీసులు కోర్టుకు ఫైనల్ రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. అఫిడవిట్ ట్యాంపరింగ్ అంటూ లేనిపోని మాటలు మాట్లాడుతూ సోషల్ మీడియాలో శిక్ష ఖాయమంటూ తీర్పులు ఇస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్న వీరిపై న్యాయపరంగా తగిన చర్యలు తీసుకుంటామని విక్రం దేవ్, శర్మ హెచ్చరించారు. ఫిర్యాదుదారుల వద్ద సరైన ఆధారాలు ఉంటే ఎప్పుడో తీర్పు వచ్చేదన్నారు. ప్రజల హృదయాలను గెలవలేక పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. మంత్రిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలంతా గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అడ్వకేట్లు భాస్కర్, నర్సింహులు, ఈశ్వర్, ప్రభు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రాయన్ 3 పై విద్యార్థులకు అవగాహన

- మిడ్జిల్, మహమ్మదాబాద్ మండలాల్లో ర్యాలీలు



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రపంచ దేశాలకే భారతదేశ దీటుగా చంద్రాయన్ 3 విజయవంతం అయిందని మన దేశంలో ఎంతోమంది శాస్త్రవేత్తలుగా ఎదుగు తున్నారని అధ్యాపకులు జాన్ ప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెంటిమెంట్ హై స్కూల్ విద్యార్థులు చంద్రయన్ 3 విజయ వంతమైనందుకు విద్యార్థులకు లైవ్ ద్వారా అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుంట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 విక్రమ్ లాండర్ సురక్షితంగా చంద్రుని యొక్క దక్షిణ ధ్రువంలో విజయవంతంగా చంద్రుడిపై దిగిందని తెలిపారు. పాఠశాలలోని ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.తర్వాత పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులకు చంద్రయాన్ -3 లాండింగ్ వీడియోను విద్యార్థులు తిలకించారు. ఒకప్పుడు భారతదేశం ఎద్దుల బండిపై రాకెట్ ను తీసుకెళ్లినటువంటి దేశం అని కొన్ని దేశాల ద్వారా అవమానింపబడినటు వంటి మన దేశం ఈనాడు ఆదేశాల అన్నిటికి దీటుగా నిలబడిందన్నారు. మన దేశం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంప్రయిల్ జోసెఫ్, డైరెక్టర్ షీనా జోసెఫ్ , ఉపాధ్యాయులు రవి కుమార్, లింగం , జాన్ ప్రకాష్ ,సుకుమాన్ , హేమలత పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : బుధవారం చంద్రయాన్-3 విజయవంతం కావడంతో గురువారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని అధికారులు, జెడ్పిహెచ్ఎస్ బాలుర విద్యార్థులు పెద్ద ఎత్తున జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా తహసీల్దార్ యేసయ్య మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతం కావడం దేశం గర్వించదగిన రోజుగా చరిత్రలో నిలిచిపోయింది. ఇస్రో శాస్త్రవేత్తలు కృషి ఫలించింది చంద్రుని దక్షిణ ధ్రువం పై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సురేష్,ఆర్ఐ యాదయ్య, ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి ,విజయానంద్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి,నాయకులు రాజేశ్వర్, అంతయ్య గుప్తా పాల్గొన్నారు.



ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా ఎస్పీ నరసింహ ఉత్తర్వుల మేరకు గురువారం బాయ్స్ జూనియర్ కాలేజ్ ట్రాఫిక్ అవగాహన సదస్సు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి యువతే రేపటి పౌరులని ఆనాటి పెద్దలు చెబితే, ప్రస్తుతం యువత అంతర్జాలం వినియోగించుకుని చాలామంది చెడు వ్యసనాలకు లోనవుతున్నారని తెలిపారు. అంతర్జాలంలో ఉన్న మంచిని మాత్రమే గ్రహించాలని కోరారు. తల్లిదండ్రులు కూడా యువతపై దృష్టి పెట్టి వారిని సక్రమమైన మార్గంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తల్లిదండ్రులు యువతకు అవసరం ఉన్నది మాత్రమే ఇప్పించాలని తెలిపారు. పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇప్పించడం, ఇంటర్నెట్ ప్రొవైడ్ చేయడం, కాలేజీకి వెళ్లడానికి వాహనాలు కొన్ని నివ్వడం చేస్తున్నారన్నారు. వాటి వల్ల వాళ్లకు ఉపయోగ ఉందా లేదా అని ఆలోచించడం లేదన్నారు. వాహనదారులందరూ వాహనాలను నడపడం గురించి తెలిసినంతగా ట్రాఫిక్ రూల్స్ గురించి తెలుసుకోవడం ముఖ్యమని తెలిపారు. లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి నడపడం వల్ల ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినట్లైతే జరిమానాలు విధించడమే కాకుండా, జైలుకి కూడా వెళ్తారని తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసుల తరపున విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సు లో 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాయ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీ భగవంత చారీ, లెక్చరర్స్, ట్రాఫిక్ ఎస్ఐ శంషుద్దీన్, ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ రమేష్ ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగోసారి జడ్చర్లలో లక్ష్మారెడ్డి దే విజయం

- మాజీ ఎంపీటీసీ వెంకట శివప్రసాద్

నవతెలంగాణ -మిడ్జిల్



జడ్చర్ల నియోజకవర్గంలో డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ వెంకట శివప్రసాద్ తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి నాలుగో సారిగా ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు గురు వారం హైదరాబాదులోని ఆయన నివాసంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బాబా, వెంకట్ సాగర్ తో కలిసి హైదరాబాదులోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివా సంలో శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ నాయకుడు రాష్ట్ర ఏర్పాటు కోసం మొట్ట మొదటి రాజీనామా చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్లలో నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని గ్రామాలలో మండలాలలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత లక్ష్మారెడ్డికి దక్కిందని తెలిపారు. తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి తండాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి అని ఎన్నికలకు మూడు నెలల ముందు 115 స్థానాలు అభ్యర్థులను ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రజలందరూ కూడా పనిచేసే నాయకులకు అండగా ఉండాలని కోరారు.

గల్లంతైన యువకుడి కోసం జూరాల కాల్వలో గాలింపు

నవ తెలంగాణ పెబ్బేరు

బంధువుల ఇంట్లో వివాహ వేడుకలకు హాజరై జూరాల కాలువలో గల్లంతైన యువకుడి కోసం గురువారం గాలింపు చర్యలు చేపట్టారు. పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నవీన్ 22 సంవత్సరాలు అనే యువకుడు పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నవీన్ పెద్దమ్మ కూతురి వివాహ వేడుకలకు హాజరయ్యారు. అర్ధరాత్రి సమయంలో బహిర్భూమికి వెళ్లేందుకు బాటిల్లో నీటిని తీసుకునేందుకు జూరాల కెనాల్ లోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలువలో పడి కొట్టుకుపోయాడు. తనతో పాటు వచ్చిన మరో ఇద్దరు అతన్ని ఆపలేకపోయారు. ఎవ్వరికి ఈత రాకపోవడంతో యువకుడు గల్లంతయ్యాడు. గురువారం ఉదయం జూరాల అధికారులకు సమాచారం ఇవ్వడంతో నీటి ఉధృతిని తగ్గించినప్పటికీ యువకుడు ఆచూకీ తెలియకపోవడంతో గాలింపు చర్యలను ఉధృతం చేశారు. కొంతమంది కాలువలోకి దిగి దిగువ భాగం వరకు వెతికారు. గల్లంతయిన నవీన్ హైదరాబాదులో బిల్డర్ దగ్గర సూపర్వైజర్ గా పని చేస్తున్నట్లు బంధువులు తెలిపారు.



54 మందికి 'మైనార్టీ బంధు' చెక్కుల పంపిణీ

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 54 మందికి రూ.లక్ష చొప్పున రూ.54 లక్షలు మైనారిటీ బంధు కింద చెక్కులను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంపూర్ణంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వనపర్తి

శుక్రవారం 25 ఆగస్టు 2023 **2**

దళిత ప్రతినిధిగా అజయ్ ఎన్నిక

ఆత్మకూరు : ఆగస్టు 26 ,27 తేదీలలో హైదరాబాదులో హరిత ప్లాజాలో జరుగు దళిత జాతీయ కన్వెన్షన్ కు అమరచింత పట్టణానికి చెందిన ఎస్. అజయ్ ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల నుండి వివిధ సంఘాల నాయకులు 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఈ జాతీయ సదస్సుకు అవకాశం కల్పించినందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాతీయ సదస్సులలో దళితుల డిక్లరేషన్ రూపొంది ంచినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దళిత అజెండాను ముందుకు తీసుకుపోనున్నట్లు ఆయన పేర్కొన్నారు . అజయ్ ఎంపిక పట్ల వివిధ ప్రజాసంఘాల నాయకులు శ్యాంసుందర్, బుచ్చన్న ,వెంకటేష్, రాఘవేంద్ర, అనంతమ్మ,ఇతరులు హర్శం వ్యక్తం చేశారు.

పరిశుభ్రత పాటిస్తే అంటురోగాలు మాయం

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి శంకర్

నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తే అంటు రోగాలు దరి చేరవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంటలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ (బాలికల)లలో అంటువ్యాధులపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అంతకుముందు వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా మొదలగు అంటువ్యాధుల నివారణలో భాగంగా జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్జి ఆధ్వర్యంలో హాస్టల్ గదులు, క్లాస్ రూంలు, బాత్ రూమ్లు, టీచర్స్ క్వటర్స్ లో బ్రీడింగ్ చక్కర్స్ ద్వారా పైరేత్రూమ్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవిశంకర్ సందర్శించి విద్యార్థినీలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగహన కల్పించారు. ప్రిన్సిపాల్ గోవర్ధన్ అభ్యర్థన మేరకు టీ -హబ్ ద్వారా విద్యార్థినీలకు రక్తపరీక్షలు నిర్వహించేందుకు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పరిమళకు ఫోన్లో మాట్లాడి ఆదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ గంధం రాజు, శ్రీనివాస్, బ్రీడింగ్ చక్కర్స్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులందజేత



నవతెలంగాణ- చిన్నంబాయి

మండల పరిధిలోని పెద్దమానూరు గ్రామంలో 2,50,000/- రూపాయల ఎల్వోసిని అందచేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గ్రామ నాయకుల ద్వారా వారి పరిస్థితి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలం లోని పెద్దమారుర్ గ్రామానికి చెందిన .చిన్న కురుమయ్య..చింతలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే కి వివరించారు. వారు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకుని సిఎంఆర్ఎఫ్ పథకం కింద 2,50,000/-రూపాయల ఎల్వోసిని మంజూరు చేయించి గురువారం వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ - మదనాపురం

ప్రజలందరూ ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని భీమా స్పెషల్ కలెక్టర్,దేవరకద్ర రిటర్నింగ్ అధికారి నటరాజన్ అన్నారు.మదనాపురం మండలం తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నాడు ఆయా గ్రామాల బిఎల్ఓలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు.ఈ నెల 26, 27వ తేదీన పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ఓటరు నమోదు దరఖాస్తులను స్వీకరించలన్నారు.ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి సూచనలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి, వివిధ గ్రామాల బిఎల్ఓలు పాల్గొన్నారు.

దంతనూర్ గ్రామంలో ఘనంగా తొట్టి వేడుకలు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో బోనాల ఉత్సవాల బాగంగా బుధవారం రాత్రి తొట్టి పండుగ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు వీధుల గుండా తొట్టిని ర్యాలీగా తీసుకెళ్ళి ఊరేగించారు.అనంతరం గ్రామ సమీపంలోని అమ్మవారి ఆలయంలో తొట్టిని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడా లేని విదంగా ప్రతి సంవత్సరం దంతనూరు గ్రామంలో ఆనవాయితీగా అత్యంత భక్తశ్రద్ధలతో ఉత్సవాలను చేపడుతున్నట్లు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి యాదమ్మ,సర్పంచ్ శ్రావణి జమ్ములు, నాయకులు ప్రవీణ్ రెడ్డి,రవి,అరవింద్, గణేష్, మన్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయం పై విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ప్రవేట్ పాఠశాల విద్యార్థులు ఇస్రో చంద్రయాన్ విజయంపై పట్టణంలో ప్రధాన వీదుల గుండా శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు జై భారత్..జయహెూ భారత్.. అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల సలహాదారులు గంగాధర్ మాట్లాడుతూ.. ఇది ఇస్రో శాస్త్రవేత్తల విజయమని ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని 1000 మంది శాస్త్రవేత్తలు నాలుగు సంవత్సరాల శ్రమ ఫలితంగా విజయమని ఆయన పేర్కొన్నారు.

లిఫ్ట్ పైపులు మరమ్మత్తు చేయాలి

అలంపూర్ : అలంపూర్ మండల క్యాతూరు లిఫ్ట్ పైప్ లైన్ పగిలిపోయి దాదాపు 10 రోజుల క్రితం పగిలిపోయాయి. గురువారం పగిలిన లిఫ్ట్ పైపులను సంపత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈఈ కి ఫోను చేసి లిఫ్ట్ పైపులను మరమ్మతు చేసి రైతులకు సాగునీరు అందివ్వాలని డిమాండ్ చేశారు. నదిలో నీరు ఉన్న పైపులకు మరమ్మతులు చేయకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని, లిఫ్ట్ కమిటీ సభ్యులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకి ధన దాహం అధికార దాహం తప్ప రైతుల గోస, పంట పొలాల పరిస్థితులు పట్టడం లేదని విమర్శించారు.సమస్యను నాలుగు రోజుల్లో పరిష్కరించి పంట పొలాలకు నీరు అందెలా చూసి, రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో ఈ నెల 28న రైతులతో కలిసి అలంపూర్ చౌరస్తా లో ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అడ్డాకుల రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బలేశ్వర్ రెడ్డి, వెంకటేష్, శ్రీన్, ప్రసాద్ గౌడ్, లక్ష్మీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ భూములల్లో మొక్కలు పెంచుతాం

తిమ్మాజిపేట : ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూములలో సంపద వనాలు పెంచాలని ప్రభుత్వాన్ని నిర్ణయించిందని ఆ మేరకు మొక్కలు నాటుతామని డిఎఫ్ఓ జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ రెడ్డి తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ రిజర్వాయర్ కట్ట సమీపంలో ఇరిగేషన్ భూములు ఉన్నాయన్నారు.. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారి ఉపాధి హామీ అధికారులు సిబ్బంది సహకారంతో గుంతలు తీసి మొక్కలు నాటుతామన్నారు. పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ సమీపంలో సంపాద వాహనాల కోసం ఇరిగేషన్ భూములను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ, ఏపీవో నరసింహులు ఈసీ తయ్యబ్, టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మి, నాగమణి, బాలరాజ్, శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సాంకేతిక రంగంలో గొప్ప విజయం


తిమ్మాజిపేట : సాంకేతిక రంగంలో గొప్ప విజయమని ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా చంద్రాయన్3 చంద్రంపై విజయవంతంగా దిగడంతో భారత దేశ ప్రజలు గర్వించదగ్గ విషయమని మండల విద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుజాత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

స్వాతంత్ర సమరయోధులతో స్ఫూర్తి పొందాలి

• జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ- వనపర్తి

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని స్ఫూర్తి పొందేందుకు జిల్లాలో ఆగస్టు, 14 నుండి 24 వరకు ప్రదర్శించిన గాంధీ సినిమా వనపర్తి జిల్లాలో విజయవంతమ యిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అమృతోత్సవాల్లో భాగంగా నేటి తరం విద్యార్థులకు స్వాతంత్ర్య సమర యోధుల ను స్మరించుకోవడం, స్వాతంత్ర్య పోరాటం జరిగిన తీరును కళ్లకు కట్టినట్టు చూపించిన గాంధీ సినిమా ను ప్రభుత్వ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని కొత్తకోట, పెబ్బేరు కలుపుకొని 7 సినిమా థియేటర్లలో రోజు ఉదయం ఒక షో పిల్లలకు ఉచితంగా ప్రదర్శించడం జరిగింది. ఈ పది రోజుల్లో వనపర్తి జిల్లాలోని 7 థియేటర్లలో 55 షోలు ప్రదర్శించగా మొత్తం 20,446



మంది పాఠశాల విద్యార్థులు గాంధీ సినిమాను తిలకించినట్లు తెలియజేశారు. చివరి రోజు అయిన ఆగస్టు 24న 1936 మంది విద్యార్థులు సినిమా చూసి ఆనందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సినిమాకు సురక్షితంగా తీసుకువెళ్లి చుపించినందుకు అభినందనలు తెలిపారు.

రైతులను మోసం చేస్తున్న సర్కార్

వనపర్తి : రైతులను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తోందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రైతులకు రైతుబంధు ప్రకటించి నెల రోజులు అయిపోయినా అధికారులు వాళ్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సీరియల్ ప్రకారంగా కాకుండా ఐదు ఎకరాలు ఉన్న రైతులకు కొంతమందికి మాత్రమే రైతుబంధు ఇచ్చారని పేర్కొన్నారు. అందరికీ ఇవ్వకుండా ఎనిమిది ఎకరాలు ఉన్న రైతులకు కూడా కొందరికి మాత్రం వారి అకౌంట్లో డబ్బులు పడ్డాయన్నారు. ఆ విధంగా కాకుండా సీరియల్ ప్రకారంగా 5 ఎకరాలు అయినాక ఆరు ఎకరాలు ఆ విధంగా సీరియల్ ప్రకారంగా ఇవ్వాలని కోరారు. కానీ ఆ విధంగా కాకుండా వారి ఇష్టమొచ్చినట్టు రైతుల అకౌంట్లో డబ్బులు వేస్తున్నారని, మిగతా రైతులు చాలామంది వరి నాట్లు ఉన్నందున పెట్టుబడులకు రూపాయలు లేక రైతుబంధు రాక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు చేయవలసి వస్తుందన్నారు. అదేవిధంగా రైతులకు 24 గంటల కరెంటు అని మాటలకే పరిమిత మైందని, కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితిలో రైతులు చాలా మంది ఆందోళన ఉన్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ అని 2018 సంవత్సరంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి, చేసిందన్నారు. కానీ వడ్డీకే సరిపోయే పరిస్థితి ఉన్నందున ప్రకటించినప్పటి నుండి లక్ష రూపాయలు అస్సలు వడ్డీతో సహా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని, రైతులందరికీ రైతుబంధు ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని సంఘం తరపున ఆయన డిమాండ్ చేశారు.

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శుచి, శుభ్రత, వైద్య భద్రత అవసరం : ఐద్వా

వనపర్తి : మాతా శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే రోగులకు సూచి శుభ్రత వైద్య భద్రత చాలా ముఖ్యమని భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మీ సహాయ కార్యదర్శి సాయి లీల అభిప్రాయపడ్డారు. బుధవారం మాతా శిశు సంరక్షణ గవర్నమెంట్ హాస్పిటల్ని ఐద్వా బృందం సభ్యులు రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందే వైద్యంపై సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సర్వేలో అనేక ఆసక్తికర విషయాలు బయటపడ్డా యన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను డాక్టర్లు సరిగా పట్టించుకోవట్లేదన్నారు. వాళ్లకు సరిపోయే మందులు ఇవ్వట్లేదన్నారు. వైద్యంపై భరోసా లేదన్నారు. రాత్రిపూట డ్యూటీలో డాక్టర్లు



సిబ్బంది సరిగా ఉండటం లేదని విమర్శించారు. పేషెంట్లకు విశ్వాసం కలిగించేటట్టుగా వైద్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దవాఖానలోని బాత్రూంలు, హాల్స్, శుభ్రత కరువైందన్నారు. పేషెంట్ల వెంట వచ్చే రోగులకు సౌకర్యాలు లేవ న్నారు. నాణ్యమైన భోజనం అందించాలని నీటి వసతి కల్పించాలని కోరారు. ఆస్పత్రి లో శాని టేషన్ నిర్వహణ అధ్వానంగా ఉందని ప్రతిరోజు శుభ్రం చేయాలని కోరారు. అపరిశుభ్రంగా ఉంటే బయట నుంచి రోగంతో వచ్చినటువంటి రోగులు, సహాయకులు విజిటర్స్ కి కొత్త రోగాలు వచ్చే అవకాశముందన్నారు. మరి ముఖ్యంగా మంచినీటి కొరత ఎక్కువగా ఉందని ఈ సమస్యను అధిగ మించాలని సూచించారు. వైద్యులు రోగులకు ఎక్కువగా మందులు బయటికి రాస్తున్నారని, వైద్యానికి సరిపడా మందులన్నీ ఉచితంగానే పంపిణీ చేయాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే త్వరలోనే ఐద్వా ఆధ్వర్యంలో మహిళా రోగుల సమస్యలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను హెచ్చరించారు. సర్వేలో ఐద్వా సభ్యులు రేణుక ,అలివేల పార్వతి, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి: ఎస్పీ

వనపర్తి : నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్ట్ తయారు చేసి కోర్టు లో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ రక్షిత కే. మూర్తి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారి నేరసమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లాలోని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండిం గులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ల వారిగా వర్టికల్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తెజవత్ డిస్పీ శ్రీ ఆనంద రెడ్డి, సి.ఐ లు మహేశ్వర్, శ్రీనివాస రెడ్డి, రత్నం, ఎస్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ , డీసీ అర్బిఎస్ఐ , జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అందరికీ పక్కా ఇల్లు: చిన్నారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని ఏఐసిసి కార్యదర్శి, టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వార్డు కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీని పర్యవేక్షించడానికి డాక్టర్ జి చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి భారాసా ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలను ప్రజలకు వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు మైనార్టీలకు గతంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ రుణాలు ఇచ్చిందని, ప్రజా ప్రయోజనాలను ప్రస్తుత ప్రభుత్వాలు మరిచి వారి వ్యక్తిగత లాభలనే చూసుకుంటున్నారని మండిపడ్డారు, కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో జిల్లా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లల పొట్ట కొడుతున్న వార్డన్

• గోదాముకు తరలించిన విద్యార్థుల రేషన్ బియ్యం
• మన్ననూర్ ఎస్టీ బాలికల హాస్టల్ కు తరలింపు
• వివరాలు చెప్పేందుకు తప్పించుకున్న సంబంధిత అధికారులు



అచ్చంపేట రూరల్ : ప్రభుత్వం వసతి గృహాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు కడుపునిండా నాణ్యమైన భోజనం పెట్టి వారి బాగోగులు చూసుకోవాలని విద్యార్థులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన వసతి గృహాల వార్డెన్లు పిల్లలకు చాలీచాలని భోజనం వడ్డించి అక్రమంగా బియ్యాన్ని అమ్ముకునేందుకు అధికారుల అన్నదండలతో మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వాడనుల వ్యవహారం జోరుగా సాగుతుంది. వివరాల్లోకి వెళితే... బుధవారం రోజు అచ్చంపేట సివిల్ సప్లై గోదాం నుండి సుమారు 70 కింటల్లా బియ్యాన్ని అచ్చంపేట పట్టణ కేంద్రంలో గల ఎస్టీ బాలుర వసతి గృహం వార్డెన్ కాశన్న అచ్చంపేట మన్ననూర్ గ్రామంలో గల ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలకు బియ్యాన్ని తీసుకెళ్లాడని గోదాం ఇన్చార్జి వెంకటేశ్వర్లు ఫోను ద్వారా తెలిపారు. గురువారం గోదాం తెలుగు దినమని ఈరోజు ఎవరికీ బియ్యము విడుదల చేయలేదని ఆయన దిశకు వివరించారు. అయితే గోదాము నుండి విడుదలైన బియ్యాన్ని నేరుగా వసతి గృహాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత వార్డెన్లదే అన్నారు. కానీ అచ్చంపేట పట్టణంలో గల ఒక్క ఎస్టీ బాలుర వసతి గృహానికి మొత్తం బియ్యాన్ని తీసుకెళ్లి సుమారు 20 గంటలకు పైగా తన వద్ద నిలువ ఉంచుకొని గురువారం మధ్యాహ్నం ఏపి22 డబ్ల్యు 5248 నెంబరు గల ఒక డీసీఎం వాహనంలో అచ్చంపేట ఎస్టి బాలుర వసతి గృహం కు చెందిన ఇద్దరు వర్కర్ల సహకారంతో వార్డెన్ నుండి నేరుగా పట్టణ సమీపంలో ఉన్న ఒక రైసు మిల్లు వద్ద అట్టి బియ్యాన్ని అమ్మేందుకు వెళ్లగా ఆ విషయం మీడియా గ్రహించి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తుండగా... మీడియా చట్టపడింది. విషయాన్ని డీసీఎం డ్రైవర్ ను బియ్యం ఎక్కడి నుంచి తీసుకొస్తున్నావని మీడియా అడుగ గా అచ్చంపేట ఎస్టీ హాస్టల్ నుండి హాస్టల్ వర్కర్లు జానకిరామ్, వెంకటేష్ సూచించిన విధంగా రైస్ మిల్లు వద్దకు తీసుకెళ్లాలని, వారు మరల ఇక్కడ నుంచి మరల హాస్టల్ వద్దకు తీసుకెళ్లాలని తెలపడంతో బియ్యాన్ని ఇక్కడికి తీసుకొచ్చారన్నారు.

డిటిడిఓ దృష్టికి : అచ్చంపేట ఎస్టీ బాలుర వసతి గృహం నుండి దొడ్డిదారున అమ్మేందుకు వెళ్లిన విషయం మీడియా ద్వారా డిటిడిఓ కమలాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా... ఆయన సంబంధిత అధికారిని విచారణ చేయమని ఆదేశించామని తెలిపారు.

గ్రామపంచాయతీ సమస్యను పరిష్కరించాలి

• పాన్గల్ మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట యాదవ్ సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏం బాల్య నాయక్

నవ తెలంగాణ - పాన్గల్

గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని పాన్గల్ మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట యాదవ్ సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏం బాల్య నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరుకు వినతి పత్రాన్ని సర్పంచులు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాల్య నాయక్ సర్పంచుల సంఘం మండల కార్యదర్శి వెంకట యాదవ్ మాట్లాడుతూ సర్పం చులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం తక్షణమే



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 18 నెలల నుండి గ్రామ పంచాయతీకి రావలసిన నిధులు రావడం లేదన్నారు గ్రామ పంచాయతీలో చేసిన పనికి పెండింగ్ బిల్లులు రావడం లేదన్నారు. గత రెండు నెలల కిందట చెరువు పండగ గిరిజన వారు చాలు రైతు వేదిక ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్పంచులు సొంతం ఖర్చులు పెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమానికి 15 వేల నుండి 25 వేల వరకు అడ్వాన్స్ గా చెల్లించారు ఇంకొక గ్రామ పంచాయతీ సర్పంచులు కార్యక్రమాన్ని నిర్వహి ంచడానికి లక్ష రూపాయలు పైగా ఖర్చు చేయడం జరిగిందన్నారు. సంబ ంధించిన బిల్లును జిల్లా కలెక్టర్ అందచేయడం జరిగిందని వారు చేప్పారు.సంబంధించిన బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కూరగా వారం రోజులు కిందటనే ఆయా తహసీల్దార్ కు డబ్బులు చెల్లించావని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ విషయాన్ని తహసీల్దార్ కు అడగగా మాకు ఇలాంటి డబ్బులు చెల్లించలేదని ఆరోపి ంచారు. ఈ సమస్యను పరిష్కరిం చాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ రంగానాయక్ గూడెం సర్పంచ్ విష్ణు కదిరపాడు సర్పంచ్ లక్ష్మయ్య ,గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి కార్పొరేషన్ చెక్కులు పంపిణీ

పెబ్బేరు : తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్ కొరకు గతంలో దరఖాస్తు చేసుకున్న పెబ్బేరు పురపాలక కేంద్రానికి చెందిన వారికి మొదటి విడుతగా ఆరు మందికి ఆరు లక్షలు మంజూరు అయ్యాయని మున్సిపల్ కోఆప్షన్ యండి.ముస్తాక్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖాజా,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో జాతీయ దళిత సమ్మేళనం

వనపర్తి : ఆగస్టు 26, 27వ తేదీలలో హైదరాబాదు లోని టూరిస్ట్ ప్లాజా సీఎం క్యాంప్ ఆఫీస్ బేగంపేట లో జాతీయ దళిత సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమ్మేళనానికి దేశంలోని 27 రాష్ట్రాల నుంచి 300కు పైగా ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. దేశంలో దళితుల యొక్కఆర్థిక సామాజిక సాంస్కృతిక రాజకీయ రంగాలలో స్థితిగతులపై చర్చించి..రాబోయే కాలంలో దళితుల సమస్యల పరిష్కారం కొరకై హైదరాబాద్ దళిత డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో దేశంలోని 80 దళిత కుల సామాజిక సంఘాలు పాల్గొంటున్నాయని.. అదేవిధంగా దళిత సామాజిక ఉద్యమ నాయకులు మేధావులు ఈ సమ్మేళనంలో పాల్గొంటున్నారని అన్నారు.ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దళిత కుల సామాజిక సంఘాల కు పిలుపునిచ్చారు.

రోడ్ల విస్తరణకు సహకరించండి

పెబ్బేరు : రోడ్ల విస్తరణకు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు గురువారం పట్టణ అభివృద్ధిలో భాగంగా పెబ్బేరు పట్టణ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్న తరుణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ల స్థలాల్లో కొంత భాగం కోల్పోతున్న వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుందని వారు పట్టణ అభివృద్ధికి సహకరించాలని స్థలాలు కోల్పోతున్న వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్రెస్వామి,మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు,3 వ వార్డు కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్,8వ వార్డు కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి,12 వ వార్డ్ కౌన్సిలర్ మేకల సుమతి ఎల్లయ్య యాదవ్,టౌన్ ప్లానర్ వరప్రసాద్, మేనేజర్ గణేష్ బాబు,జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల పట్ల చొరవ చూపడం హర్షణీయం

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగుల పట్ల కేసీఆర్ చొరవ చూపడం హర్షణీయమని రైతు కో ఆర్డినేటర్ రాములు గౌడ్ అన్నారు.మదనాపురం మండలములోని అజ్జకోలు గ్రామంలో సిఎం కేసీఆర్,దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిత్ర పటా లకు గ్రామంలోని నాయకులు,దివ్యాంగులు కలిసి గురువారం నాడు క్షీరాభిషేకాలు నిర్వహించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడారు.దివ్యాంగుల జీవన శైలీ కోసం ఏ ప్రభుత్వం ఆలోచన చేయని విదంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పిన్షన్లను పెంచి ఇప్పుడు 3016 రూపాయలను 4016కి పెంచి అండగా నిలవడం చాల అదృష్టమని కొనియాడారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శాంతమూర్తి, నాయకులు కరగడ్ల మల్లేష్,బోయిని శ్రీను, జమీల్,రాజు, గ్రామస్తులు,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

శ్రేయకు అభినందనలు



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణానికి చెందిన ఎం.శ్రేయ ఉత్తమ ప్రతిభ కనబరిచి జనగామ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నందు ఉచిత మెడికల్ సీటు సాధించి తన సత్తా నిరూపించు కుంది. శ్రేయ చూపిన ప్రతిభకు బల్మూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవన, వెటర్నరీ డాక్టర్ వెంకటేష్, అచ్చంపేట మాజీ ఎంపీపీ పర్వతాలు ముదిరాజ్, అచ్చంపేట అంకాలమ్మ గుడి అధ్యక్షులు మొక్తాల వెంకటేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు శ్రేయను సన్మానించారు. అచ్చంపేట పట్టణంలోని మారుతినగర్‌లో నివాసముంటున్న ఎం.వెంకటేష్, ఇంద్రావతి శ్రేయ తల్లిదండ్రులు ఎం.వెంకటేష్ బల్మూరు మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

వీరారెడ్డికి ఘన నివాళి



బిజినేపల్లి : మండలంలోని పోలేపల్లి గ్రామంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరారెడ్డి బుధవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెంకటస్వామి, మహేందర్, ముధం మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు నజీర్, ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రవికుమార్‌కు ఎమ్మెల్యే అభినందనలు

అచ్చంపేట రూరల్ : భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన చంద్రయాన్-3 విజయవంతం కావడంతో భారతదేశం చరిత్ర సృష్టించింది. ఈ సాటిలేని విజయంలో కీలకంగా వ్యవహరించిన శాస్త్రవేత్త నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం, బల్మూరు మండలం, తుమ్మెన్ పేట గ్రామానికి చెందిన ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ రవికు మార్ ఉండడం మనకు ఎంతో గర్వకారణమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ఆయన కృషిని అభినందించారు. శాస్త్రవేత్త రవికుమార్‌తో ఫోన్లో మాట్లాడి చంద్రయన్-3 విజయవంతంలో భాగస్వాములు అయినందుకు అచ్చంపేట ప్రాంతం, తెలంగాణ రాష్ట్రం, భారతదేశ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని, చంద్రయాన్-3 మిషన్‌లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు.

లక్ష 18 వేల రూపాయల రికవరీకి ఆదేశాలు

అచ్చంపేట రూరల్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన వివిధ పనులలో అలసత్వం వహించి పతక ఉద్దేశాన్ని నీరుగార్చిన సంబంధిత ఉద్యోగ స్తులకు షోకాజ్ నోటీసులతో పాటు రికవరీ, పెనాల్టీలకు ఆదేశించి నట్లు ఎంపీడీవో మధు సూదన్ గౌడ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణ లో అడిషనల్ డైరెక్టర్ డీఆర్డీఓ డీ.రాజేశ్వరి ఆధ్వర్యం లో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జూన్ 2021 నుంచి 31 మార్చి 2023 వరకు 11కోట్ల 90లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ పనులలో సిబ్బంది అలసత్వం వల్ల అనేక అవకతవకలు జరిగినట్లు అడిషనల్ డైరెక్టర్, డీఆర్డీఓ డీ.రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెలుగులోకి వచ్చాయన్నారు. సంబంధిత సిబ్బంది అయినా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో పాటు సంబంధిత ఉద్యోగస్తులకు షోకాజు నోటీసులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రికవరీ డబ్బులు 87,151 రూపాయలతో పాటు పెనాల్టీ డబ్బులు 31వేలను సంబంధిత ఉద్యోగస్తుల నుంచి రికవరికి ఆదేశించామన్నారు.

కాంగ్రెస్‌లో మహిళలకు గౌరవం లేదు : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : కాంగ్రెస్‌లో మహిళలకు సరైన గౌరవం లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోగురువారం మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌లో మహిళలకు సరైన గౌరవం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మహిళలను చులకనగా చూసే పార్టీ అని ఎద్దేవా చేశారు. సీఎం ఆధ్వర్యంలో తెలంగాణలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్రాబాద్ టౌన్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 55మంది ముస్లీం మహిళలు, 7మంది బీసీ మహిళలు మొత్తం 62 మంది మహిళలు బీఆర్ఎస్‌లో చేరారన్నారు. వారికి పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు.

విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



అచ్చంపేట రూరల్ : 60 పాఠశాల విద్యార్థులకు 250 నోట్ బుక్‌లను పంపిణీ చేసినట్లు వటవర్లపల్లి గ్రామ సర్పంచ్ చత్రు నాయక్ తెలిపారు. గురువారం అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యా ర్థులకు ఆయన నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు కావలసిన నోటు బుక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ గంధం సూర్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు జ్యోతి, వార్డు సభ్యులు భరత్, శీను నాయక్, రమేష్, మాజీ చైర్మన్ కర్నాటి శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి రాంబాబు, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి'



తాడూర్ : విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ పాండు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగంలో మండల పరిధిలోని ఉన్న హై స్కూల్ విద్యార్థి, విద్యార్థినీలకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసిక శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. అదేవిధం గా మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు. మండల స్థాయిలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభావంతులైన క్రీడాకాలను వెలికి తీయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ రెడ్డి , నోడల్ ఆఫీసర్ తిరుపతయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం అనిల్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్, వివిధ పాఠశాల పీఈటీలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం : బీఎస్పీ



తెలకపల్లి : బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని నాగర్‌కర్నూల్ బీఎస్పీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ తెలకపల్లి మండల కేంద్రం నుండి తిమ్మాజీపేట్ వరకు దాదాపు 50కిలో మీటర్ల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మీద ఎన్నో దశబ్దాల క్రితం ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి బహుజన రాజ్యం స్థాపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పని చేస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ అసెంబ్లీలో నూటికి 99శాతం ఉన్న పేదల రాజ్యం స్థాపించడానికి అలుపెరుగని కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసువుల రామకృష్ణ, జిల్లా ఇంచార్జ్‌లు బిసమోల్ల యోసేఫ్, అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉపాధ్యక్షులు పరుశరామ్, కోశాధికారి ఆనంద్, మండలాల అధ్యక్షులు వెంకటేష్, శివ శంకర్, రాంచందర్, లక్ష్మణ్, సురేందర్ నాయకులు హర్ష ముదిరాజ్, శివకృష్ణ, బాలనాగులు, సుల్తాన్ పాల్గొన్నారు.

పోలింగ్ బూతులను పరిశీలన



తిమ్మాజిపేట : ఈనెల 26, 27 తేదీలలో ప్రత్యేక ఓటర్ దినోత్సవం సందర్భంగా 18ఏళ్లు నిండినవారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ జెకే.మోహన్ సూచించారు. వివిధ గ్రామాలలో ఉన్న పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎదురేపల్లి, మారేపల్లి, నేరాలపల్లి, బుద్ధసముద్రం, అమ్మపల్లి, అవంచ, రాళ్లచెరువు తండా, ఇప్పలపల్లి గ్రామాలలో ఉన్న పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలోని గదులను, పరిసరాలను ఆయన పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

అలంకారప్రాయంగా పర్యాటకుల అతిథి గృహం..!

- పట్టించుకోని పర్యాటకశాఖ అధికారులు


అచ్చంపేట : అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ నల్లమల్ల అడవులలో పర్యాటకులకు వసతుల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన శ్రీ ఉమామహేశ్వరం సమీపంలో టూరిజం శాఖ రూ.10కోట్లు ఖర్చు చేసి బేస్ క్యాంప్, పర్యాటకుల అతిథి గృహం అన్ని వసతులతో, సౌకర్యాలతో నిర్మాణం చేశారు. వినియోగించకపోవడంతో, పర్యాటక శాఖ పట్టించుకోకపోవడంతో ప్రజాధనం రూ.10కోట్లతో నిర్మించిన అతిథి గృహం అలంకారం ప్రాయంగా మారింది. 2020లో పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అతిథి గృహాన్ని ప్రారంభించారు. నేటికీ అతిథి గృహం నిరుపయోగంగా ఉంది. అతిథి గృహాన్ని వినియోగంలోకి తీసుకొస్తే పర్యాటకుల సందర్శన పెరుగుతుంది.



ఈ ప్రాంత నిరుద్యోగులకు కొంత ఉపాధి దొరికే అవకాశాలున్నాయి. పాలకులు, అధికారులు ఈ దిశగా ఆలోచన చేయడం లేదు. టూరిజం శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఉమామహేశ్వరంలో నిర్మించిన అతిథి గృహాన్ని వినియోగంలోకి తీసుకురావాలని నల్లమల్ల ప్రాంత ప్రజలు, పర్యాటకులు కోరుతున్నారు.

గువ్వలకు హ్యాట్రిక్ సాధ్యమేనా..?

- 60ఏండ్లలో మూడోసారి గెలిచిన ఎమ్మెల్యేలు లేరు



అచ్చంపేట : ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అచ్చంపేటలో గత 1962 నుంచి 2018 వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వరుసగా మూడుసార్లు ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి విజయం సాధించలేదు. అచ్చంపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన, నీతికి నిజాయితీకి పేరు పొందిన నాయకుడు మహేంద్ర నాథ్ 1967, 1972లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రెండుసార్లు వరుసగా మహేంద్ర గెలుపొందారు. మూడవసారి అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చెందారు. అదే విధంగా మహేంద్రనాథ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న మంచి సౌమ్యుడు. అందరిని పేరు పెట్టి పలకరించే వ్యక్తిత్వం కలిగిన పోతుగంటి రాములు 1994, 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ మూడవసారి ఓటమి పాలయ్యారు. ప్రజలలో అంతటి పేరుగాంచిన వ్యక్తులకు హ్యాట్రిక్ సాధ్యం కాలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్టానం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థిగా గువ్వల బాలరాజును ప్రకటించింది. 2014, 2018లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గువ్వల బాలరాజు వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ముచ్చటగా మూడవసారి గువ్వల బాలరాజు ఎమ్మెల్యేగా గెలుస్తారని వారి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదే జరిగితే 60ఏండ్ల చరిత్రలో హ్యాట్రిక్ గెలుపు తో గువ్వల చరిత్ర సృష్టిస్తాడు. గతంలో అచ్చంపేట అసెంబ్లీ బరిలో రెండు రాజకీయ పార్టీల అభ్యర్థులు కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య మాత్రమే పోటీ ఉండేది. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఆమ్ ఆద్మీ ఇలా మరో రెండు రాజకీయ పార్టీల నుంచి అసెంబ్లీ అభ్యర్థులుగా బరిలో ఉండనున్నారు. అదేవిధంగా మరో ఐదు మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. అదే స్థాయిలో బీజేపీ అభ్యర్థులు, బీఎస్పీ అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇటీవల ఎమ్మెల్యేల ఎరా కేసులో గువ్వల బాలరాజు ఉన్నారు. ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపింది. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఫోన్ చేసి 100 కోట్లకు ఎలా అమ్ముడుపోయావు అంటూ అడిగారు. సంబంధించిన వాయిస్ రికార్డులను సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొట్టాయి. అదేవిధంగా బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌పై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అనుచిత వాక్యాలు చేయడం. బీఎస్పీ ఆధ్వర్యంలో అచ్చంపేటలో గువ్వల బాలరాజుకు వ్యతిరేకంగా నిరసనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. గువ్వల వ్యవహార శైలి నచ్చకపోవడంతో ఆయనతో కలిసి పనిచేసిన ఉద్యమ నాయకులు, సన్నితులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఒక ఫ్లెక్సీ ఏర్పాటు విషయంలో సొంత పార్టీ ఎంపీ పీ.రాములకు ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చిన ఫోన్ ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో గువ్వలకు హ్యాట్రిక్ సాధ్యం కాదని పలువురు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. అచ్చంపేటను పాలించిన ఎమ్మెల్యేలు 1962లో కే.నాగన్న, 1967లో పుట్టపాక మహేంద్ర నాథ్, 1972లో పుట్టపాక మహేంద్రనాథ్, 1978లో ఆర్ఎం.మనోహర్, 1983లో పుట్టపాక మహేంద్ర నాథ్, 1989లో డి.కిరణ్ కుమార్, 1994లో పి.రాములు, 2004లో డాక్టర్ వంశీకృష్ణ, 2009లో పి.రాములు, 2014లో గువ్వల బాలరాజు, 2018లో గువ్వల బాలరాజు ఎమ్మెల్యేగా గెలుపొంది అచ్చంపేటను పాలించారు.

గాంధీ సినిమా ప్రదర్శన విజయవంతం : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని స్ఫూర్తి పొందేందుకు జిల్లాలో ఆగస్టు 14 నుండి 24 వరకు ప్రదర్శించిన గాంధీ సినిమా నాగర్‌కర్నూల్ జిల్లాలో విజయవంతమయిందని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ గురువారం తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అమృతోత్సవాల్లో భాగంగా నేటి తరం విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించు కోవడం, స్వాతంత్ర్య పోరాటం జరిగిన తీరును కళ్లకు కట్టినట్టు చూపించిన గాంధీ సినిమాను ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ కలుపుకొని 7 సినిమా థియేటర్లలో రోజు ఉదయం ఒక షో పిల్లలకు ఉచితంగా ప్రదర్శించారు. ఈ పది రోజుల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 7 థియేటర్లలో 55 షోలు ప్రదర్శించగా మొత్తం 23,032మంది పాఠశాల విద్యార్థులు గాంధీ సినిమాను తిలకించినట్లు తెలిపారు. చివరి రోజు అయిన ఆగస్టు 24న 4 థియేటర్లలో 1389 మంది విద్యార్థులు సినిమా చూసి ఆనందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సినిమాకు సురక్షితంగా తీసుకువెళ్లి చూపించినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.





మన ఊరు-మనబడితో పాఠశాలలకు మహర్దశ : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : మన ఊరు-మన బడితో పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన వున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రూ.కోటి నిధులతో చేపట్టనున్న అదనపు తరగతుల నిర్మాణం, డైనింగ్ హాల్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థుల ఉన్నతమైన చదువు కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. అదే విధంగా బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి త్వరలోనే అన్ని రకాల సౌకర్యాలతో కొత్త భావనాలను నిర్మించి విద్యార్థినిలకు చదువుకోవడానికి వీలుగా ఉండేలా కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరామ్ నాయక్, మైనార్టీ నాయకులు అమీనోద్దీన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కళాశాల లెక్చరర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి

- జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి



మహబూబ్‌నగర్ డెస్క్ : ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి నాగర్‌కర్నూలు జిల్లాలో దివ్యాంగులు సహాయక ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి టీయూ.వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాకు మంజూరైన 10 టూ వీలర్‌కు 75శాతం అంగవైకల్యం, డిగ్రీ/పీజీ విద్యార్థులు, లెర్నర్ లైసెన్స్ కలిగి ఉన్నవారు 45 దరఖాస్తులు చేసుకున్నారని, 8 బ్యాటరీ వీల్‌చైర్‌కు 40శాతానికి పైగా అంగవైకల్యం ఉన్న 12ఏళ్లలోపు 11 వికలాంగులు దరఖాస్తులు చేసుకోగా, 5 ల్యాప్‌టాపుల కోసం 75శాతానికి పైగా అంగవైకల్యం కలిగి, డిగ్రీ/పీజీ చదివే ఐదుగురు దరఖాస్తులు చేసుకోగా, 4జీ స్మార్ట్ ఫోన్ కోసం 51శాతానికిపైగా వైకల్యం ఉన్న బధిర దివ్యాంగులు, ఇంటర్మీడియట్, ఆపై చదువుతున్న వారు కేవలం నలుగురు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారని, వివిధ ఉపకరణాల కోసం దివ్యాంగుల దరఖాస్తుల వారిగా వారి సర్టిఫికెట్లను గురువారం నాగర్‌కర్నూల్ నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నా రు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో నివేదికలు పంపిస్తామని ప్రభుత్వం నుంచి రాగానే అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియలో జిల్లా రవాణా అధికారి ఎర్రి స్వామి, జిల్లా ఇమినైజేషన్ అధికారి రవినాయక్, డీఆర్డీఏ, డీడబ్ల్యూడీఏ అధికారులు స్వర్ణలత, శంకర్, దివ్యాంగుల విజిలెన్స్ కమిటీ మెంబర్స్ కందనూలు నిరంజన్, రాజశేఖర్, బాలీశ్వర్, గౌతమ్, దివ్యాంగులు కృష్ణయ్య, ప్రసాదు, వెంకటయ్య బీమ్ సాగర్, బాలపిరు పాల్గొన్నారు.

ఎన్నికలు, రాజకీయాలపైనే ముఖ్యమంత్రి దృష్టి : మాజీ మంత్రి నాగం

మహబూబ్‌నగర్ డెస్క్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలు, రాజకీయాలపైన దృష్టి సారించి ప్రజా సమస్యలను, ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేయకపోవడం వల్ల రైతుల పంట ఎదగడం లేదన్నారు. రైతుల కష్టాలకు ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయకపోవడం వల్ల యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించవలసిన ప్రభుత్వం కొత్త సమస్యలను సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 5300 పాఠశాలలను మూసివేశారన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నీటి హక్కును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కాదు రైతులను రుణాల నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి నిజాం కాలం నుండి కాపాడుకుంటూ వస్తున్న ప్రభుత్వ భూములను విక్రయించి రియల్ ఎస్టేట్ వ్యాపారుల ను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని గ్రామాలలో ప్రజలు తిరుగనివ్వకుండా తరిమికొట్టుతారన్నారు. ప్రాజెక్టులకు కాంగ్రెస్ అడ్డుపడలేదన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆర్భాటాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. సమావేశంలో నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, నారాయణగౌడ్, పాండు, సుధాకర్, అహ్మద్, లక్ష్మయ్య పాల్గొన్నారు



ధృవ పత్రాలన్నీ ఇక నుంచి మీ సేవా కేంద్రాల్లోనే : తహసీల్దార్

- తహసిల్దార్ కార్యాలయానికి ఎవ్వరూ రావాల్సిన అవసరం లేదు

అచ్చంపేట రూరల్ : కులం, ఆదాయం, స్థానిక ధ్రువపత్రాల కొరకు ఎవరు కూడా తహసిల్దార్ కార్యాలయానికి రావద్దని, మండలంలోని మీసేవ కేంద్రాలలో నమోదు చేసుకొని అక్కడే ధృవపత్రాలు సమర్పించాలని అచ్చంపేట మండల తహసిల్దార్ ఏ.పాండు నాయక్ అన్నారు. గురువారం అచ్చంపేట తహసిల్దార్ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీ సేవల ద్వారా పౌర సేవలలో ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ప్రజలకు ధ్రువపత్రాల జారీ కోసం అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇకనుంచి కులం, ఆదాయం, స్థానిక, రేషన్ కార్డుల మార్పులు చేర్పుల నిమిత్తము తహసిల్దార్ కార్యాలయానికి ఎవరు రావద్దని దరఖాస్తుతో పాటు ధృపత్రాల జారీ వరకు మొత్తం ప్రక్రియ కూడా మీ సేవలో నుంచే నిర్వహించాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రానికి 30రోజులు, ఆదాయ ధృవీకరణ పత్రానికి 7రోజుల సమయం ఉంటుందన్నారు. ప్రభుత్వం విధించిన గడువులోగా విచారణ జరిపిన తర్వాత దరఖాస్తుదారు మొబైల్ నంబర్‌కు మెసేజ్ వస్తుందని, అప్పుడు మాత్రమే మీ సేవలో వెళ్లి మీకు ఇచ్చిన రసీదులను చూపించి ధ్రువపత్రాలను ప్రింట్ తీసుకోవాలన్నారు. గడువు సమయంలోగా ఎవరు కూడా మీసేవ కేంద్రాలపై గాని, తహసిల్దార్ కార్యాలయంలో వచ్చి ఒత్తిడి చేయరాదని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల సందర్భంగా, ఇక్కడ తహసిల్దార్ కార్యాలయంలో పని చేసిన సిబ్బంది సంఖ్య దృష్ట్యా మీ సేవ కేంద్ర నిర్వాహకులకు తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ జెట్టి అశోక్ కుమార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు కృష్ణాజి, శశిధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ అంజి, మీసేవ కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.



'ముదిరాజ్ జాతిని అవమానపరిచిన అంతు చూస్తాం'



బిజినేపల్లి : మత్స్యకార ముదిరాజ్ జాతినిఅవమానిస్తే పార్టీల అంతు చూస్తామని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అల్లోజి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు మత్స్యకార ముదిరాజ్ కుల బంధువులారా కేసీఆర్ జాబితాన్ని చూస్తే ఏకపక్షంగా ఉంది. ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయపరంగా, సామాజిక పరంగా ఎదిగి రాజ కీయబరిలో దిగడానికి తయారుగా ఉన్నప్పటికీ, కేసీఆర్ పార్టీలో ఉన్న కొంతమంది ముదిరాజ్ బిడ్డలు ఎంతో ఆశగా ఎదురుచూశారన్నారు. కార్యక్రమంలో మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొందయ్య, ఉపాధ్యక్షులు బాలకృష్ణయ్య, మిద్దె యాదయ్య, గూడ కాశన్న, మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పినమ్మని నరసింహ, శంకరయ్య, కార్యదర్శి భీమయ్య, ఉపాధ్యక్షులు ఇండ్ల మల్లికార్జున్, మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం యూత్ అధ్యక్షులు మధు, మార్కెట్ సంఘ అధ్యక్షులు కంపిల కేశవులు, సంఘ సభ్యులు రాజు, మాసయ్య, కుందేళ్ళ రాజు, సిద్దుల శివరాజ్, కావాలి యాదయ్య, కేబీ.రవి, గంగణమొని రామకృష్ణ, జజల మహేష్, జజాల శ్రీను, గంగణమొని హరీష్, అభణమొని మనోహర్ పాల్గొన్నారు.

త్వరలో మైలారం మీదుగా కోడేరుకు బస్సు




కోడేరు : మండల కేంద్రమైన కోడేరు నుంచి మైలారం, కదిరపాడు, శాఖపూర్, పానగల్ మీదుగా బస్సు సౌకర్యం కల్పిస్తామని వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ వేణు గోపాల్ అన్నారు. గురువారం కోడేరు బస్టాండు ఆవరణలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ చైర్మన్ సజ్జనర్ ఆదేశాల మేరకు కోడేరు మండలానికి అదనంగా బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కోడేరు మండల కేంద్రం నుంచి నాగులపల్లి, నాగుల పల్లి తండ, మూలమడత తాండ, నార్యా నాయక్ తాండ, మైలారం, కదిరిపాడు, శాగాపూర్, పాన్‌గల్ మీదుగా వనపర్తి వరకు ఆర్టీసీ బస్సులు నడిపిస్తామన్నారు. త్వరలో రూటు పరిశీలన చేసి ఆ గ్రామాల మీదుగా బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే రోడ్డు ఇరువైపులా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది దేవేందర్ గౌడ్, శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య, చిన్నారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఉప్పునుంతల : మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10గంటలకు పోచమ్మ చౌరస్తా దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పీవీ.మోహన్, నాగర్‌కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ పాల్గొంటారని, అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

భూమిని కబ్జా చేస్తున్నారని బాధితులు ఆరోపణ



అచ్చంపేట : బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి శివారులో 303/2/1 సర్వే నెంబర్‌లో ఎకరా 20గుంటలు భూమి తరతరాల నుండి 60, 70ఏండ్ల నుంచి వంశపారపర్యంగా వస్తున్న భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితులు భీషమ్మ, భర్త మురళిలు ఆరోపిస్తున్నారు. మా నాన్నకు కుమారులు లేకపోవడంతో వంశోద్ధారకురాలు అయిన భీషమ్మ అనే నేను మా నాన్న ద్వారా పట్టా పొందినానని తెలిపారు. అయినప్పటికీ మా గ్రామంలో కొందరు మా కుటుంబ సభ్యులు నిరంజన్, శ్రీను, అంజి, తిరుపతయ్య, కృష్ణయ్య, శివయ్య, ఉషమ్మ, శివ, బాలయ్య, నిరంజన్‌లు మీకు ఎలాంటి సంబంధం లేదని, ఇది మా భూమి అని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వారిపై స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, దాడి చేసిన వారికి వత్తాసు పలుకుతు న్నారని బాధితులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన పట్టా బుక్ ఉన్నప్పటికీ మాపై కక్ష గట్టి మమ్ముల భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేతకు నివాళులు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కన్ రెడ్డి అశోక్ రెడ్డి తాత కాంగ్రెస్ సీనియర్ నేత కాన్ రెడ్డి మాధవరెడ్డి బుధవారం మృతి చెందాడు. విషయం తెలిసిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటికి వెళ్లి మాధవ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వార్డు సభ్యులు గడ్డికోపుల ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు శివశంకర్, యాదగిరిరెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన సాలయ్య గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి పెద్దపల్లి గ్రామానికి వెళ్లి సాలయ్య మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి బాధిత కుటుంబాన్ని ఓదార్చి, వారికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.10 వేలు విరాళం

వెల్దండ : మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయానికి అయ్యప్ప డీజే, డెకరేషన్ యజమాని సిరామోని రమేష్ రూ.10వేలు విరాళంను గురువారం అందజేశారు. గ్రామ సర్పంచ్ అంజి నాయక్, వార్డు మెంబర్ నరేష్, సురేందర్, గ్రామ శ్రీను నాయక్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు తరాషింగ్, మజిలాల్ శంకర్, లచ్చిరాం, చిన్న నర్సింహ ఆర్థిక సాయం అందించిన వారిలో ఉన్నారు.

మర్యాద సుధాకర్ రెడ్డికి నివాళులు

ఉప్పునుంతల : మండల పరిధిలోని జప్తి సదగోడు గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐదు సార్లు ఎలక్షన్లు లేకుండా గ్రామ సర్పంచిగా ఏక ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ వీరాభిమాని మర్యాద, సుధాకర్‌రెడ్డి(70) అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని గురువారం ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షుడు శుభాస్ రెడ్డి ఉన్నారు.

మృతిరాలు కుటుంబానికి ఆర్థిక సాయం

వంగూరు : నాలుగు రోజుల క్రితం మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త అంకురి మల్లయ్య మొదటి కూతురు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్నీ పరామర్శించడానికి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట అసెంబ్లీ బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ క్యామ మల్లయ్య వెళ్లి వారి కుటుంబానికి మరో ధైర్యాన్ని కల్పించి అదే విధంగా ఆర్థిక సహాయం చేశారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

వంగూరు : సెప్టెంబర్ 10న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ అధ్యక్షులు నారిమళ్ళ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నల్లమల్ల నగారా భారి బహిరంగ సభ పోస్టర్, కరపత్రం బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మోత్కూరి నాగార్జున్ పాల్గొని మాట్లాడారు. 30శాతం కమీషన్ తీసుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు గుద్దటి మల్లయ్య, మాజీ అచ్చంపేట అసెంబ్లీ అధ్యక్షులు మీసాల స్వామి, ఉపాధ్యక్షులు పానుగంటి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి జాకీర్, మండల బహుజన్ సమాజ్‌పార్టీ నాయకులు మీసాల సురేష్, పెరుమల తిరుపతయ్య, కాంపల్లి అంజి, జాజాల రవి, సతీష్, శివ, గణేష్, ఉదయ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల
4
శుక్రవారం 25 ఆగస్టు 2023

సెప్టెంబర్ 9న లోక్ అదాలత్

నారాయణపేటటౌన్ : జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు.. నారాయణ పేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెప్టెంబర్ 9, 2023 శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నారాయణపేట జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే త్వరగా కేసులు పరిష్కారమై సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ , కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు తదితర రాజీపడే కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు హాజరై తమ తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. రాజీ కుదుర్చుకునే కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని సూచించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు గాను వివిధ తేదీలలో న్యాయమూర్తులతో, పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు , చిట్ ఫండ్ మేనేజర్లతో, కోర్టు కానిస్టేబుల్స్ తో వేరు వేరు సమావేశాలు ఏర్పాటు చేసి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి, కక్షిదారులకు లోక్ అదాలత్ వలన కలిగే మేలును మీ వంతుగా, మీ శైలీలో తెలుపాలి అని ఈ సందర్భంగా కోరారు. కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాజీపడే పెండింగ్ కేసులను పరిష్కరించుటకు తగినన్ని బెంచీలను ఏర్పాటు చేసి, కక్షిదారుల సమయం వృథా కాకుండా, ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా, వీలైనంత త్వరగా కేసు పరిష్కరించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించాలని కోరారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కోసం న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. మిగతా వివరాల కోసం 8506281129 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

భవిత కేంద్రం ప్రారంభం



క్రిష్ణా : ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రాన్ని ఎంఈఓ వెంకటయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి సరైన పోషకాహారం లభించకపోవడం , జన్యు లోపాలతో పాటు పోలియో, పక్షవాతం, వినికిడి లోపం, బుద్ధిమాంద్యం వంటి 21 రకాల వైకల్యాలతో బాధపడుతున్న పలువురు చిన్నారులకు అవసరమైన విద్య, వైద్యం అందించేందుకు భవిత కేంద్రం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం నిజాముద్దీన్, ఐఆర్పీ నాగేశ్వర్, సీఆర్పీలు ఆమీన్ రెడ్డి, రమేష్ ,ఉపాధ్యాయులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



క్రిష్ణా : పూలే, అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహవిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. మండలంలోని హిందూపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పూలే, అంబేద్కర్‌ల విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే నెల 8వ తేదీన హిందూపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పూలే,అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుషప్ప, బ్యగరి శుబాష్, అనిల్ కుమార్ నర్సింలు , మహేంద్ర, అశోక్ అంజప్పా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



ధరూర్ : గద్వాల నియోజకవర్గ పరిధిలోని కేటీదొడ్డి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సింగిల్ విండో డైరెక్టర్ సీఎం సురేష్, శేషాద్రి, డబ్బా రాముడు అధ్వర్యంలో తాలూకా కో ఆర్డినేటర్ , జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, ఆలూర్ కృష్ణ, రాము, గోవింద్, వీరన్న, పాండు నాయుడు, కొండయ్య వీరన్న, విద్య కర్రెప్ప, గోవింద్, నరసింహులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లను సూపర్‌వైజర్ వాసంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అక్కడి పిల్లలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ప్రీ స్కూల్ యాక్టివిటీస్‌ను చెక్ చేసి సమయపాలన పాటించాలని సూచించారు. లేనిచో శాఖా పరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సూపర్‌వైజర్ హెచ్చరించారు.



పట్టుబడ్డ వాహనాలకు వేలం వేయాలి : ఎస్పీ

- ఆకస్మికంగా పోలీస్‌స్టేషన్ తనిఖీ

ఉండవల్లి : పట్టుబడిన వాహనాలకు వేలం వేయాలని ఎస్పీ సృజన అధికారులను ఆదేశించారు. గురువారం ఉండవల్లి పోలీస్ స్టేషన్‌ను జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిస్థితులను పరిశీలించారు. పట్టుబడిన వాహనాలకు వేలం వేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. మొక్కలు నాటాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో కేసుల పరిశీలన, రికార్డుల తనిఖీలు తదితర వాటిపై ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు , ఎస్సై బాలరాజు ,ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లుగా నమోదు చేసుకోండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజాస్వామ్యంలో ప్రజలు వారికీ నచ్చినవారికీ ఓటు వేసే ఓటరుకు ఉంటుందని,18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు తమ పేర్లను ఓటర్ జాబితాలో తప్పక నమోదు చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, కేజీబీవీ ప్రిన్సిపాల్స్‌తో ఓటరు నమోదు ప్రక్రియ, ఓటు పై అవగాహన, ఓటింగ్ యంత్రాలతో ఓటు వేసే విదానంపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు రానున్న సందర్భంగా 2023 సవత్సరానికి సంబంధించి ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని, అట్టి జాబితా లో మీ పేరు నమోదు అయి వుందా లేదా అన్నది చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. నమోదు కాకుంటే ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ చేయుటకు సెప్టెంబర్ 12 వరకు చివరి తేది ఉందని , ఓటరుగా తమ పేర్లను విధిగా నమోదు చేసుకోవాలని అన్నారు. ముందే నమోదు చేసి ఉంటే చెక్ చేసుకొని ఏవైనా మార్పులు, చేర్పులు, ఉంటే తెలపాలని అన్నారు. ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీ లలోనాలుగు రోజులు ఆయా పోలింగ్ స్టేషన్ లలో బీ ఎల్ ఓ లు ఉంటారని, ఓటరు జాబితా లో పేరూ ఉందా లేదా అని చెక్ చేసుకోవాలని , జాబితాలో తప్పనిసరిగా వారి పేర్లు నమోదు అయి ఉన్నవా చెక్ చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు.కళాశాలల వారీగా ఓటర్‌గా నమోదు అయిన వారి వివరాలు ప్రిన్సిపాల్స్ తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైతే ఇంకా పేర్లు నమోదు చేసుకోలేదో వారిని తప్పని సరిగా ఓటరు జాబితా పేరు నమోదు చేయించాలని అన్నారు. ప్రతి కళాశాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు ఈవీ ఎం, వీవీ ప్యాట్ల ద్వారా విద్యార్థిని,విద్యార్థులకు ఓటు వేసే విదానంపై అవగాహన కల్పిం చారు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ఎలా వాడాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. . ఈ సమావేశంలో గద్వాల్ ,ఆలంపూర్ తహసీల్దార్‌లు హరి కృష్ణ, జుబేర్, ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయరాజు, శ్రీపతి నాయుడు, సంపత్ కుమార్, అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థిని ,విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు క్వాలిటీ మొక్కలు అందించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల : జిల్లా లో ఆయిల్ ఫాం తోటలు పండించే రైతులకు క్వాలిటీ మొక్కలు ఇవ్వాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్సు హాల్‌లో ఉద్యాన వన శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు , అధికారులు ఆయిల్ పామ్ తోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలని, నర్సరీల నుంచి అందించే మొక్కలు క్వాలిటీగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. నాసిరకం మొక్కలను నర్సరీ స్తాయి లోనే గుర్తించాలని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు చాలా ముఖ్యమని, సబ్సిడీ పై రైతులకు అవగాహన కలిపించాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా లో ఆయిల్ పార్మ్ తోటల పెంపకం పై కమిటీని ఏర్పాటు చేసామని, కమిటీ లో రైతులు ఉన్నారని, వారు గత మూడు సంవత్సరాల నుంచి సాగు చేస్తునారని అన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మూడు నెలల కొకసారి తోటల సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఎల్ డీ ఎం, అయ్యపు రెడ్డి, టీఎస్ ఆయిల్ ఫెడ్ తిర్మల్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస చారి, సైంటిస్ట్ రాజశేఖర్, బాల కృష్ణ, రాధా కృష్ణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట పట్టు చీరలకు ప్రపంచ గుర్తింపు

- హ్యాండ్లూమ్ డైరెక్టర్ అలుగు వర్షిణి

నారాయణపేట టౌన్ : ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి నారాయణపేట పట్టు చీరలు ప్రసిద్ధి చెందాయని మరింత ప్రసిద్ధి చెందే విధంగా చేనేత కార్మికులు కృషి చేయాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ డైరెక్టర్ అలుగు వర్షిని అన్నారు. గురువారం రివ్యూ ఆన్ డిపార్టెంటల్ స్కీమ్స్, మార్కెటింగ్ అండ్ ప్రొడక్షన్, సొసైటీ ప్రొకర్మెంట్, నారాయణపేట పట్టణ చేనేత కార్మికుల స్థితిగతులు సొసైటీల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షలో కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలుగు వర్షిని మాట్లాడుతూ నారాయణపేట పట్టుచీరలు ఎంతో ప్రసిద్ధి చెందాయని అన్నారు. జిల్లాలో ఏడు చేనేత సొసైటీలలో మూడు పని చేయడం లేదని అధికారులు వివరించారు. సొసైటీ వారు డ్రస్సు దుప్పట మెటీరియల్ ను ఆమెకు వివరించారు. కాంచీపురం లో పట్టు చీరల శిక్షణ కావాలి అని అడగగా సొసైటీ వారు అందరూ సమ్మతిస్తే శిక్షణకు పంపుతామని డైరెక్టర్ తెలిపారు. ప్రస్తుతం సొసైటీ వారికి కంప్యూటర్ రేషన్ చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీలలో ఎలక్షన్ ద్వారా,ప్రతి ఒక్క చేనేత కార్మికులు సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా చేనేత కార్మికులు పనులు చేసుకోవచ్చన్నారు. మాస్టర్ వీవర్స్ కొత్త డిజైన్తో వస్తే రాష్ట్రవ్యాప్తంగా సరైన రేటు నిర్ణయిస్తామని తెలిపారు. ప్రతి చేనేత కార్మికుడికి సొసైటీ అండగా ఉంటుందని జిల్లాలో చాలా మంది చేనేత కార్మికులు ఉన్నారని అందరూ సభ్యత్వం పొందాలన్నారు. సొసైటీ 1/3 ఉంటే సహాయం చేస్తామని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి సొసైటీలు సరిగా నడవడం లేదని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు పలు సమస్యలు ఆమె దృష్టికి కార్మికులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నారాయణపేట ట్రెడిషనల్ చీరలను పరిశీలించారు అనంతరం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న మగ్గాలను పరిశీలించారు హ్యాండ్ వర్క్ పనిని సొసైటీ వారు ఆమెకు వివరించారు. అలాగే హ్యాండ్లూమ్ సెంటర్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ మయాంక్ మిత్తల్, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ ఏడి దాసరి బాబు, హ్యాండ్లూమ్స్ డివో చంద్రశేఖర్, మాస్టర్ వీవర్లు శ్రీనివాస్, కాసరగు, గణప, రఘురాములు, ప్రభాకర్, నరసింహులు చేనేత సహకార సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ కళ్యాణి, నారాయణ, సురేందర్ సభ్యులు పాల్గొన్నారు.



మీసేవ నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా ఉపాధ్యక్షులు మల్లన్ కోటి శంకర్

నర్వ: మీ సేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మీసేవ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ అన్నారు. మీసేవ నిర్వాహకుల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ..మీసేవ నిర్వాహకులు ఆధ్వర్యంలో గురువారం నర్వ తహసీల్దార్ రాజా గణేష్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మీసేవ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ మీసేవల ద్వారా 2017 డిసెంబర్ నాటికీ రూ.10 కోట్ల లావాదేవీలు జరగటంతో కేంద్ర స్థాయిలో గుర్తింపు రావడం జరిగిందన్నారు. కష్టించి పనిచేసిన మీసేవ నిర్వాహకులకు మాత్రం ప్రయోజనం దక్క లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మీసేవ నిర్వాహకులకు పెరిగిన ధరల ప్రకారం కమిషన్ పెంచుతూ నిర్వాహకులకు కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు వర్తింపచేయాలన్నారు. ఏ విధంగా మీసేవ నుంచి తొలగించిన పహనీలు,ఆర్ ఓ ఆర్ సర్వీసులు పునరుద్ధరించాలని కోరారు. ధరణి సర్వీసులను కేవలం మీసేవలో మాత్రమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా పడుతున్న మీసేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రోజుకో నిరసనను తెలుపుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కార్యచరణను రూపొందించుకొని సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మీసేవ నిర్వాహకులు టీ అంజయ్య, బాలరాజు, రాయుడులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..

తహసీల్దార్‌కు వినతి ..

మరికల్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని మీసేవ నిర్వాహకులు గురువారం తహసీల్దార్ సునీతకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు, నారాయణపేట జిల్లా లీగల్ అడ్వైజర్ ఎం కేఆర్ భీంరాజ్ మాట్లాడుతూ మీసేవ ద్వారా 2017 డిసెంబర్ నాటికీ రూ.10 కోట్ల లావాదేవీలు జరగటంతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చింది తప్పా రూ.10కోట్ల లావాదేవీలు చేసిన వారికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీసేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, మీసేవ కమిషన్స్ పెంచాలని, ప్రధానంగా గతంలో మాదిరి బ్యాంకు నుంచి రైతులకు ఋణం పొందెందుకు పహనీలు, ఆర్ఓ ఆర్, సర్వీసెస్‌లు మీసేవ ద్వారా పునరుద్ధ రించాలన్నారు. అలాగే ధరణి సర్వీసులను కేవలం మీసేవలలో మాత్ర మే వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీసేవ నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు బీ చంద్రశేఖర్, శ్రీనివాసులు, అంజనేయులు , మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

సత్వరమే సమస్యలు పరిష్కరించాలి..

ఊట్కూర్ : మీసేవ నిర్వాహకుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు ప్రకాష్, ఎండీ రఫీ , కిరణ్, నరేష్‌లు మీ సేవ నిర్వాహకుల సమస్యలపై మాట్లాడారు.



మరికల్‌లో..

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేటటౌన్ : నారయణపేట జిల్లాలో 2023-24 విద్యాసంవత్సరానికి నూతనంగా ప్రారంభిస్తున్న బీసీ గురుకుల కళశాల (డిగ్రీ) బాలురలో మొదటి సంవత్సరానికి బీ ఏ (జీపీహెచ్), బీకాం(సీ ఎ), బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ(బీజెడ్‌సీ) కోర్సులలో ప్రవేశం కోసం అర్హత గల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల కన్వీనర్ సుగుణ గురువారం ఒక ప్రకటన తెలిపారు. అర్హత గల విద్యార్థులు ధ్రువపత్రాలతో మఖ్తల్ ఎల్లమ్మకుంటలోని బీసీ గురుకుల పాఠశాల 9154102760 మరికల్‌లోని బీసీ గురుకుల పాఠశాల (9014219040) , మక్తల్‌లోని బీసీ గురుకుల పాఠశాల 9652198324 రాయచూర్ రోడ్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కళాశాల విదారులకు ఉచిత విద్య వసతి అవకాశంతో పాటు జీవనోపాధికై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం పైన సూచించిన ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత



మాగనూర్: మండలం కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 27 మంది కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదా రులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు తెలం గాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు . అదేవిధంగా పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ అమీర్, ఆర్ ఐ శ్రీశైలం , ఎంపీపీ శ్యామలమ్మ , వైస్ ఎంపీపీ దూల తిప్పయ్య , జెడ్పీటీసీ వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, మాగనూరు సర్పంచ్ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు అశోక్ గౌడ్, మంజుల, నరసింహులు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు, సమరసింహారెడ్డి, రఘు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

30న ప్రతిభ పురస్కారాలు అందజేత

మాగనూర్ : నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా 2022- 2023 విద్యా సంవత్సరానికి పది, ఇంటర్‌లో ప్రథమ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన, ఎస్ఐ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు మఠం పీఠాధిపతులు శ్రీ పంచమ్మ సిద్దలింగ మహాస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 వ తేదీన నారాయణపేట జిల్లా మాగానూర్ మండలం నేరడగం గ్రామంలోని పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠంలో ఉదయం 10 గంటలకు ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన పూర్ణ మలావత్ ముఖ్యఅతిథిగా హాజరుకానునట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యావేత్తలు, విద్యాభిమానులు ,మఠం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, విద్యాసాగర్, నాగరాజు , అంబాదాస్, సిద్ధ లింగప్ప, వాణి పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ



మరికల్ : మండల కేంద్రంలో యువక మండలి ఆధ్వర్యంలో జై జై భారత్ మాత అంటూ నినాదాలు చేస్తూ చంద్రయాన్ -3 విజయోత్సవ ర్యాలీని గురువారం మరికల్ పెట్రోల్ బంక్ నుంచి సంత బజారు వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భారతదేశం ఎదుగుతున్న ఈర్ష పడే వ్యక్తులు ఉన్నారని అన్నారు. సమాజంలో మనిషి ఎదుగుతున్న, ఓర్వని వాళ్ళ కూడా ఉన్నారని, చంద్రయాన్-2 ఫెయిల్ అయిన దగ్గరకు వెళ్లి ఆగిపోయిన ఖర్చుతో కూడుకున్న , గట్టి పట్టుదలతో చంద్రయాన్ -3 విజయం సాధించిన శాస్త్రవేత్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు పేరు తేవాలని పలు అంశాలు విద్యార్థులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో యువకుల మండలి అధ్యక్షులు రవి కిరణ్ , రవికుమార్, కార్యవర్గ సభ్యులు, మాజీ యువకుమండలి అధ్యక్షులు జే మల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్, సురటి చంద్రశేఖర్ , గ్రామ పెద్దలు ,అఖిలపక్ష నాయకులు, ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ మహిళా ఇన్‌స్పెక్టర్‌గా బీ. కవిత

నారాయణపేటటౌన్: నారాయణపేట నూతన ఎక్సైజ్ మహిళా ఇన్స్పెక్టర్‌గా బీ. కవిత గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును ఎస్పీ కార్యాలయంలో పూల బొకే అందించారు. ఎస్పీ ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బీ. కవితకు శుభాకాంక్షలు తెలిపారు.

